

సుంకేసులకు ఇన్‌ఫ్లో

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్‌కు శనివారం 1,650 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. డ్యాంలో 1.110 టీఎంసీల నీరు నిల్వ ఉండగా కేసీ కాల్వకు 1,769 క్యూసెక్కులు విడుదల చేశారు.




రాములోరి ఉత్సవం

శ్రీరామ నవమి శోభాయాత్ర శనివారం కర్నూలులో కనుల పండువగా సాగింది. నగరం నాలుగు వైపుల నుంచి సీతారాముల విగ్రహాలు, కలశాలతో భక్తులు శోభాయాత్ర నిర్వహించారు.

ఉష్ణోగ్రతలు

కనిష్టం	25.0
గరిష్టం	38.0



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

నంద్యాల జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 91549 87033 కు ఫిర్యాదు చేయండి..
ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
నంద్యాల	రూ.1,190/-	డోన్	రూ.1,075/-
ఆళ్ళగడ్డ	రూ.1,265/-	నందికొట్కూరు	రూ.1,075/-
బనగానపల్లె	రూ.1,040/-	శ్రీశైలం	రూ.1,125/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

రంజాన్ వేళలు

	ఇఫ్తార్	సహెర్
కర్నూలు	సా॥ 6:35	ఉ॥ 4:55
ఆదోని	సా॥ 6:38	ఉ॥ 4:58
నంద్యాల	సా॥ 6:35	ఉ॥ 4:58
ఆత్మకూరు	సా॥ 6:33	ఉ॥ 4:56
బనగానపల్లె	సా॥ 6:36	ఉ॥ 4:56

హదీస్ వెలుగు :
మంచి పనులు చేస్తున్నప్పుడు ఒకరికి చూపాల్సిన అవసరం లేదు. చెడు చేస్తున్నప్పుడు ఎవరూ చూడటం లేదు అని కాదు.. సృష్టికర్త అల్లాహ్ అన్నీ చూస్తున్నారు.
– పవిత్ర ఖురాన్

ఫలరాజు ధరహాసం

సీజన్ ఆరంభంలోనే బంగినపల్లి మామిడి పండు మిలమిల మెరుస్తోంది. ఓ వైపు ఆశాజనకంగా దిగుబడి వస్తుండటం, మరో వైపు ధర ఊరిస్తుండటంతో మామిడి రైతుల్లో ఆశలు మరింత చిగురిస్తున్నాయి. గతేడాది టన్ను సగటున రూ. 70 వేల వరకు పలుకగా ఈ ఏడాది రూ. 90 వేల నుంచి రూ. లక్ష వరకు ఉండటంతో రైతుల్లో ఆనందం నెలకొంది. వాతావరణం అనుకూలించి, ఇదే ధర సీజన్ ముగింపు వరకు ఉంటే లాభాల పంట పండినట్లే.

- ఆశాజనకంగా బంగినపల్లి దిగుబడి
- ఎకరాకు 3–4 టన్నులు
- ఊరిస్తున్న గిట్టుబాటు ధర
- టన్ను రూ. లక్ష పలుకుతున్న వైనం
- ఆనందంలో మామిడి రైతులు

బనగానపల్లె: వేసవి రాగానే మార్కెట్లోకి ఫలరాజు వచ్చేశాడు. మామిడి మొదటి కోతలు ప్రారంభమయ్యాయి. బంగినపల్లి బేనిషన్‌కు ఈ ఏడాది మంచి డిమాండ్ ఉండటంతో గిట్టుబాటు ధర లభిస్తోంది. ఉద్యానశాఖ అధికారుల లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో 9,980 ఎకరాల్లో బేనిషన్ మామిడి సాగు చేశారు. ఏటా సగటున 51,896 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తోంది. కొంత కాలంగా మామిడితోటల అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం విరివిగా లభిస్తుండటంతో సాగకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. మొక్కల కొనుగోలు, సంరక్షణకు ప్రభుత్వం మూడేళ్లుగా ఎకరాకు రూ.40 వేల సబ్సిడీని మూడు విడతలుగా ఇస్తుండటంతో జిల్లాలో మామిడి తోటలు విస్తీర్ణం పెరుగుతోంది. డోన్ పరిధిలో 2,439 ఎకరాల్లో, బనగానపల్లెలో 650, వెల్దుర్తిలో 892, బేతంచెర్లలో 587, ప్యాపిలిలో 805, కల్లూరులో 496, ఓర్వకల్లులో 1,122, కోడుమూరులో 238, వెలుగోడులో 214, రుద్రవరంలో 215 ఎకరాల్లో మామిడితోటలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి ఆరంభంలోనే బంగినపల్లి బేనిషన్ రకం మార్కెట్‌లోకి వచ్చేసింది. బనగానపల్లె, డోన్, ప్యాపిలి, బేతంచెర్ల ప్రాంతాల్లో అత్యధికంగా సాగు చేశారు. ఆళ్లగడ్డ, నంద్యాల, శిరివెళ్ల ప్రాంతాల నుంచే గాక స్థానికంగా ఉన్న వ్యాపారులు బేనిషన్ మామిడిని టన్ను రూ.90 వేల నుంచి లక్ష వరకు విక్రయిస్తున్నారు.





బేతంచెర్ల ప్రాంతంలో చెట్టు నిండా కాయలు కనిపిస్తున్న దృశ్యం



ఇతర ప్రాంతాలకు రవాణా చేసేందుకు సిద్ధం చేసిన బేనిషన్ కాయలు

నాణ్యత, రుచి అద్భుతం

బనగానపల్లె ప్రాంతంలో దాదాపు 120 ఏళ్ల క్రితం బంగినపల్లి బేనిషన్ మామిడితోటల పెంపకానికి అప్పటి నవాబులు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. మామిడి పండ్లలో బేనిషన్ రకాన్ని రాజుగా, మల్లువ మంత్రిగా, దిస్‌పసన్ సేనానిగా పిలువబడుతాయి. పేర్లను బట్టి బంగినపల్లికి ఎంతో ప్రాముఖ్యత ఉందో చెప్పవచ్చు. ఇక్కడి భూములు అనుకూలంగా ఉండటంతో మామిడి తోటల సాగుకు నవాబులు ప్రత్యేకంగా బావులు తవ్వించి విస్తరించారు. బేనిషన్ పండు కాంతివంతంగా కనిపిస్తూ రుచి అద్భుతంగా ఉంటుంది. మాగిన తర్వాత పది రోజుల పాటు నిల్వ ఉండటంతో వినియోగదారులు ఈ రకాన్ని అధికంగా కొనుగోలు చేయనున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న బంధువులు, ఉద్యోగులకు స్థానికులు ఏటా ఈ పండ్లను పంపడం ఆనవాయితీగా వస్తోంది.

ఇక్కడి నుంచి వ్యాపారులు వాహనాలు, గూడ్స్ వ్యాగిన్ల ద్వారా హైదరాబాద్, ఢిల్లీ, మహారాష్ట్ర, చెన్నై తదితర ప్రధాన నగరాలకు ఎగుమతి చేస్తున్నారు.

ప్రకృతి కరుణిస్తే లాభాల పంటే..
మామిడి రైతులు ఆశించినట్లే ఈ ఏడాది వాతావరణం అనుకూలించి పూత బాగా నిలిచింది. చెట్ల నిండా కాయలు కనిపిస్తున్నాయి. అయితే పంట చేతికొచ్చే సమయంలో ఏటా మామిడి రైతులకు అకాల వర్షాలే శాపంగా మారుతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో అకాల వర్షాలు రైతుల ఆశలను నేలపాలుజేస్తాయి. ఈ ఏడాది ధర రికార్డు స్థాయిలో రూ. లక్ష పలుకుతున్న తరుణం పంటను కాపాడుకునేందుకు రైతులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎకరాకు రూ. 40 వేల వరకు పెట్టుబడి పెట్టగా.. ప్రస్తుతం దిగుబడి ఆశాజనకంగా ఉంది. ఈ క్రమంలో ప్రకృతి కరుణిస్తే ఎకరాకు దాదాపు రూ. 2.50 లక్షల వరకు లాభం పొందే అవకాశం ఉంది.

మంచి దిగుబడి



గతంలో ఎన్నడూలేని విధంగా ఈ సంవత్సరం మామిడితోటలు యజమానులు, వ్యాపారులకు లాభ సాటిగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో తెగుళ్ల ఆశించినా క్రిమిసంహారక మందుల పిచికారీతో అదుపులోకి వచ్చాయి. ఈ ఏడాది మొదట్లోనే బంగినపల్లె రకానికి మంచి డిమాండ్ ఉండటంతో వ్యాపారులు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు.
– అబ్దుల్‌హమీద్, తోట యజమాని, బనగానపల్లె

టన్ను రూ. 90 వేలకు విక్రయించా



మాకు మూడు ఎకరాల సొంత మామిడితోట ఉంది. మొదటి కోతలో నాలుగు టన్నులు దిగుబడి రాగా పది రోజుల క్రితం టన్ను రూ. 90 వేలకు విక్రయించాను. ఈ నెల చివరినాటికి మరో నాలుగు టన్నులు దిగుబడి వచ్చే అవకాశం ఉంది. గతేడాది కంటే మంచి రేటు పలుకుతుండటం అదృష్టం.
– జయరాముడు, మామిడితోటల యజమాని, బైనపల్లి, బేతంచెర్ల మండలం

వాతావరణం అనుకూలించింది



ఈ ఏడాది మామిడి పంట దిగుబడికి వాతావరణం అనుకూలించింది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో వర్షాలు లేక పొడి వాతావరణం ఉండటంతో పూత నిలబడి పిందె బాగా కాసింది. నాణ్యతకు బంగినపల్లి పేరు ఉండటంతో వ్యాపారులు ముందుగానే యజమానుల వద్ద తోటలను లీజుకు తీసుకున్నారు. చివరి వరకు ప్రకృతి కరుణిస్తే మంచి లాభాలు వస్తాయి.
– రఘువరణ్, ఉద్యానశాఖ అధికారి, బనగానపల్లె

న్యూస్‌రీల్

మల్లన్న హుండీ ఆదాయం రూ. 2.70 కోట్లు



హుండీ లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది

శ్రీశైలం టెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలోని ఉభయ దేవాలయాల్లోని హుండీలలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా నగదు రూపేణా రూ.2,70,51,419 లభించినట్లు శ్రీశైలదేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్.లవన్న తెలిపారు. శనివారం ఆలయంలోని అలంకార మండపంలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. భక్తులు 9 రోజుల వ్యవధిలో ఈ కానుకలను సమర్పించారు. నగదుతో పాటు వివిధ దేశాల కరెన్సీ వచ్చిందన్నారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య, సీసీ కెమెరాల నిఘాలో ఈ లెక్కింపు చేపట్టారు.

తిమ్మాపురం మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



జాతీయ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

మహానంది: తిమ్మాపురం మోడల్ స్కూల్‌కు చెందిన 11 మంది విద్యార్థులు నేషనల్ మీన్స్‌కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు ప్రవల్లిక, కమలాకర్, చైతన్య, బాలప్రశాంత్, శ్రీలేఖ, కార్తీక్, ఉమామహేశ్వరీ, రామ్‌చరణ్, దావూద్ ఇబ్రహీం, రాజేశ్వరి, వెంకటవర్షత ఎంపిక కాగా శనివారం ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

రాగి జావ, చిక్కీల పంపిణీ వేళల్లో మార్పు

నంద్యాల(సిటీ): జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు అందజేస్తున్న రాగి జావ, చిక్కీల పంపిణీ వేళలను రాష్ట్ర ప్రభుత్వం మార్పు చేసిందని డీఈఓ అనురాధ శనివారం తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి రాగి జావను ఉదయం 8.45 గంటలకు పంపిణీ చేస్తున్నారని, దీన్ని ప్రాథమిక, ఫౌండేషన్ స్కూళ్లలో 10.35 గంటలకు, ఉన్నత పాఠశాలల్లో 10.45 గంటలకు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. రాగిజావ తాగేందుకు విద్యార్థులకు 10 నిమిషాల సమయాన్ని ఇవ్వాలని తెలిపారు. చిక్కీ లేని రోజుల్లో మంగళ, గురు, శనివారాల్లో రాగి జావను పంపిణీ చేయాలని ఆమె సూచించారు. ఇప్పటి వరకు చిక్కీలు మధ్యాహ్న భోజన సమయంలో ఇచ్చే వారని, ఇకపై విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా సాయంత్రం పాఠశాల నుంచి బయటకు వచ్చే సమయంలో అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.

స్వయం ఉపాధిలో మహిళలు రాణించాలి

- కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్
- మూడో విడత వైఎస్సార్ ఆసరా నిధుల విడుదల
- జిల్లాలో 25,936 సంఘాల సభ్యులకు రూ.166.96 కోట్లు జమ
- బటన్ నొక్కి మహిళల ఖాతాల్లో జమ చేసిన సీఎం జగన్



పొదుపు గ్రూపు సభ్యులకు వైఎస్సార్ ఆసరా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ, మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి

నంద్యాల: మహిళలు స్వయం ఉపాధిలో రాణించి ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ అన్నారు. శనివారం ఏలూరు జిల్లా దెందులూరు బహిరంగ సభ నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడత నిధులను బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశారు. నంద్యాల జిల్లాలోని 25,936 స్వయం సహాయక సంఘాలకు రూ.166.96 కోట్లు జమ అయ్యాయి. ఈ బృహత్తర కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో లైవ్ ద్వారా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మహిళలు, అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడత కింద జిల్లాలోని డీఆర్‌డీఏ పరిధిలో 21,001 సంఘాల్లోని 2,09,692 మంది పొదుపు గ్రూపు సభ్యులకు రూ.136.10 కోట్లు, మెప్మా పరిధిలో మొత్తం 4,935 సంఘాల్లోని 43,059 మంది పొదుపు గ్రూపు సభ్యుల ఖాతాల్లో రూ.30.86 కోట్లు జమ అయ్యాయన్నారు. ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారన్నారు. నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్ట్‌ల్లో ఏకంగా చట్టం చేసి 50 శాతం మహిళలకు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. శాసన మండలిలో డిప్యూటీ చైర్‌పర్సన్, కేబినెట్‌లో ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి, ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు ఇచ్చి పెద్దపీట వేశారన్నారు. గత పాలకులు పొదుపు రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసి పొదుపు మహిళలను అప్పుల పాలు చేయగా.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకం కింద పొదుపు మహిళల రుణాన్ని విడతల వారీగా చెల్లించడమే కాకుండా సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, మార్క్‌ఫెడ్ చైర్మన్, అధికారులు వైఎస్సార్ ఆసరా చెక్కును స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేశారు.

ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



మాట్లాడుతున్న ఎస్పీ రఘువీర్ రెడ్డి

నంద్యాల: రాష్ట్రీయ స్వయం సేవక్ చీఫ్ మోహన్ భగవత్ సర్ సంఘ్ చాలక్ నేడు (ఆదివారం) సంగమేశ్వరం క్షేత్ర పర్యటన ఖరారు కావడంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నిశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ పర్యటనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగమేశ్వరం, గోకవరం గ్రామాల్లో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పర్యటించనున్నారన్నారు. సంగమేశ్వర ఆలయంలో పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని దేవదాయ శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్ర సమీపంలో వీఐపీల తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. సమీక్షలో డీఆర్‌ఓ పుల్లయ్య, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మనోహర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రసాదరావు పాల్గొన్నారు.

కర్నూలులో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్
ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ శనివారం రాత్రి కర్నూలు నగరానికి చేరుకున్నారు. నగర శివారులోని ప్రైవేట్ పాఠశాల అధినేత అతిథి గృహంలో బస చేశారు. ఆదివారం ఉదయం సంగమేశ్వరం పూజలు నిర్వహించి, జి.పుల్లారెడ్డి స్వగ్రామం గోకవరంలో మధ్యాహ్నం భోజనం చేయనున్నారు. అనంతరం కర్నూలుకు చేరుకొని తిరుగు ప్రయాణం కానున్నారు.

అందరి సహకారంతో ఉగాది ఉత్సవాలు విజయవంతం

- శ్రీశైల జగద్గురు పీఠాధిపతి



శ్రీశైల సరిహద్దు మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఈఓ, జగద్గురు పీఠాధిపతి

శ్రీశైలంటెంపుల్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తరహాలోనే శ్రీశైల దేవస్థాన యంత్రాంగం, పోలీసులు, అధికారులు ఉగాది ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించారని శ్రీశైల జగద్గురు పీఠాధిపతి డా. చెన్నసిద్ధరామ శివాచార్య మహాస్వామి అభినందించారు. శనివారం శ్రీశైల దేవస్థాన పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో ఈఓ ఎస్.లవన్న, పీఠాధిపతి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ ఉగాది మహోత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చిన కర్ణాటక, మహారాష్ట్రాలకు భక్తులకు మెరుగైన వసతులు, దర్శనం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. పాదయాత్ర మార్గంలో భీమునికొలను వద్ద కొండ ప్రాంతంలో భక్తులు అవస్థలు పడుతున్నారని, అటవీ, దేవదాయశాఖ అధికారులు మెట్లను ఏర్పాటు చేస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈఓ లవన్న మాట్లాడుతూ గతేడాది ఉగాది ఉత్సవాలకు 4.80 లక్షల మంది భక్తులు రాగా ఈ ఏడాది 6 లక్షలకు పైగా భక్తులు తరలివచ్చారని అన్నారు. ముందస్తు ఏర్పాట్లు చేయడంతో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. శ్రీశైల దేవస్థానానికి చెందిన భూమికి శాశ్వత పరిష్కారం లభించిందని అన్నారు. అటవీ, రెవెన్యూ, దేవదాయశాఖల మంత్రుల సహకారం మరువలేనిదన్నారు. శ్రీశైల భూములపై సర్వే చేసి క్షేత్ర సరిహద్దులను గుర్తించడంతో అటవీశాఖ అధికారులు కూడా అంగీకారం తెలిపారన్నారు.



వైకుంఠ సమారాధన

తేది: 27-03-2023 సోమవారం

మా అభ్యున్నతికి, మా అభివృద్ధికి పరితపిస్తూ, అనుక్షణం మాకు అంకితమై మమ్మలను మరియు ఎందరో విద్యార్థులను సన్మార్గంలో నడిపించి ఉజ్వల భవిష్యత్తును అందించి దివికేగిన మా అమృతమూర్తికి అశ్రుతప్త నయనాలతో అంజలిఘటిస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... మీ ఆశీస్సులు ఎల్లవేళలా మాపై ఉండాలని కోరుకుంటూ ప్రేమతో...

కీ॥ శే॥ శ్రీమతి పి.బి. శారదమ్మ గారు
Retd. లెక్షరర్, సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
మరణం: 19-3-2023

భర్త: B. తిమ్మయ్య
Rtd. ప్రిన్సిపాల్, ఆదర్శ విద్యాసంస్థల అధినేత

కూతురు: B. రమణ మాధవి

కుమారుడు - కోడలు
Dr.B.హరికిషన్ - S.వసంత కుమారి

మనుమలు, మనుమరాళ్లు :
M.హిమవర్షిణి, M.సాయి శ్రీ యశస్వి
B.వశిష్ట కృష్ణ, B. ప్రణతి
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

గమనిక: సమయాభావం వలన వ్యక్తిగతంగా తెలియపరచలేకపోవడం వలన పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాము. వైకుంఠ సమారాధన తేది: 27-03-2023 సోమవారం మధ్యాహ్నం 12.00లకు ఆదర్శ విద్యాసంస్థల ప్రాంగణం, మారుతి నగర్, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు నందు జరుగును.

క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

దొర్నిపాడు: దొర్నిపాడు శివారులోని కేసీ కెనాల్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు దుర్మరణం చెందాడు. ఎస్‌ఐ తిరుపాల్ తెలిపిన వివరాలు ఇలా.. అర్జునాపురం గ్రామానికి చెందిన ఇసుకపల్లి ఎర్రలింగమయ్య (58) అనే వ్యక్తి భార్య మరణించడంతో ఒంటరిగా జీవిస్తున్నాడు. శుక్రవారం రాత్రి అహోబిలం వెళ్లేందుకు దొర్నిపాడు చేరుకున్నాడు. అక్కడ ఆళ్లగడ్డ వరకు వెళ్తున్న ఆటోను ఎక్కుతుండగా బనగానపల్లి వైపు నుంచి చెన్నైకి వెళ్తున్న ట్యాంకర్ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎర్రలింగమయ్యపై ట్యాంకర్ టైరు వెళ్లడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడి అన్న కొడుకు నాగలింగమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

ధ్రువపత్రాలు సమర్పించాలి

నంద్యాల(సిటీ): నేషనల్ మీన్స్-కం-మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షలో ఎంపికైన విద్యార్థులు సర్టిఫికెట్ కోసం ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి అనురాధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలలో ఎంపికైన వారి పేర్లు డీఈఓ కార్యాలయ వెబ్‌సైట్‌లో ఉన్నాయన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 29వ తేదీ లోపు కుల, ఆదాయ, 7వ తరగతి మార్కుల పత్రంతో పాటు ఆధార్ కార్డు నకలు, హాల్ టికెట్ జిరాక్స్ కాపీ జతచేసి సంబంధిత పాఠశాల నుంచి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. 29వ తేదీలోగా ధ్రువీకరణ పత్రాలు సమర్పించని విద్యార్థులను ఓసీలుగా పరిగణించనున్నామన్నారు. తుది జాబితా విడుదలైన తర్వాత వచ్చే వాటిని స్వీకరించబోమన్నారు.

రేపు స్పందన

నంద్యాల: స్థానిక వైఎస్సార్ సెంటినరీ హాల్‌లో సోమవారం స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరించే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ హాజరు కావాలన్నారు. జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయిల్లో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమం ఉంటుందన్నారు.

కొండచిలువ హల్‌చల్



కొండచిలువను అడవిలో వదిలేందుకు తీసుకెళ్తున్న దృశ్యం

సంజామల(కోవెలకుంట్ల): సంజామల మండలం మిక్కినేనిపల్లె గ్రామంలోకి కొండ చిలువ రావడంతో గ్రామస్తులు భయాందోళన చెందారు. గిద్దలూరు కొండల్లో నుంచి సుమారు ఐదు మీటర్ల పొడవు ఉన్న కొండ చిలువ మిక్కినేనిపల్లె గ్రామంలోని పీర్లచావిడికి చేరింది. గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో ఆ శాఖ అధికారులు సురేంద్ర నాయుడు, హైమావతి సిబ్బందితో కొండచిలువను పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలేశారు.

రాములోరి ఉత్సవం.. శోభాయమానం



కల్యాణ వేదికపై సీతారాముల ఉత్సవమూర్తులు



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

కర్నూలు కల్చరల్: శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని శనివారం కర్నూలులో శోభాయాత్రను కనుల పండువగా నిర్వహించారు. నగరం నాలుగు వైపుల నుంచి సీతారాముల విగ్రహాలు, కలశాలతో భక్తులు యాత్రగా దామోదరం సంజీవయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాల మైదానానికి చేరుకున్నారు. అక్కడ పండితుల మంత్రోచ్ఛారణ మధ్య సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీరామ కల్యాణ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శతావధాని గండ్లూరి దత్తాత్రేయ శర్మ ధార్మిక ప్రవచనం చేశారు. సీతారాముల జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఉత్తమ జీవనం సాగించాలన్నారు. వీహెచ్‌పీ కేంద్ర కార్యకారిణి కమిటీ సహకార్యదర్శి వై.రాఘవులు మాట్లాడుతూ సమైక్యతతో దేశం శక్తివంతం అవుతుందన్నారు. ఉత్సవంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శ్రీరామ కల్యాణ ఉత్సవ సమితి నిర్వాహకులు కె.క్రిష్ణన్న, డాక్టర్ మోక్షేశ్వరుడు, కేసీ మద్దిలేటి, మహాబలేష్, కల్కిమురళి, దామోదర్‌రెడ్డి, నాగోజీరావు, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, హరీష్ బాబు, భాను ప్రకాష్, సుబ్రహ్మణ్యం, ప్రతాప్‌రెడ్డి, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు, వివిధ ఆలయాల కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



బళ్లారి చౌరస్తా వద్ద శోభాయాత్రకు బయలు దేరుతూ..



రాంబొట్ల ఆలయం వద్ద విగ్రహాలతో భక్తులు

ఓపెన్ పరీక్షలకు 14 కేంద్రాలు



మాట్లాడుతున్న డీఈఓ అనురాధ

నంద్యాల(సిటీ): జిల్లాలో పది, ఇంటర్ ఓపెన్ పరీక్షల నిర్వహణకు 14 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డీఈఓ అనురాధ తెలిపారు. స్థానిక ఎస్పీజీ పాఠశాలలో శనివారం డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీఈఓతో పాటు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ కే.గోపాల్, డిప్యూటీ డీఈఓ మహబూబ్ బేగ్, ముఖ్య శిక్షకుడు తైమూర్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఓపెన్ ఇంటర్, పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జిల్లాలో ఓపెన్ ఇంటర్ పరీక్షలు 1,653 మంది విద్యార్థులు రాస్తుండగా 8 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఓపెన్ 10వ తరగతి పరీక్షలు 1,149 మంది రాస్తుండగా ఆరు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ పరీక్షల జిల్లా కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, డీసీఈబీ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, ఎస్పీజీ పాఠశాల హెచ్‌ఎం జీవలత తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభాపాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సలోమి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి 8వ తరగతిలో 45 సీట్లు, ఇంటర్మీడియట్ ఎంపీసీలో 45 సీట్లు, బైపీసీలో 45 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. గుంటూరు, బాపట్ల, నెల్లూరు, ప్రకాశం, కడప, నంద్యాల, చిత్తూరు, కర్నూలు, సత్యసాయి అన్నమయ్య, అనంతపురం జిల్లాలకు చెందిన గిరిజన బాలుర అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులకు అర్హులన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.లక్షకు మించి ఉండరాదని, దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 18 చివరి తేదీగా పేర్కొన్నారు. ఏప్రిల్ 23న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇతర వివరాలకు www.aptwgurukulam.ap. gov.in, 9490957269, 9490957268, 8919461036 సంప్రదించాలని తెలిపారు.

వేసవిలో పత్తి సాగు వద్దు

నంద్యాల(అర్బన్): వేసవి కాలంలో పత్తి సాగు చేస్తే గులాబీరంగు పురుగు వృద్ధి చెంది రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆర్‌ఏఆర్‌ఎస్ ఏడీఆర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. స్థానిక కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో అధిక సాంద్రత కలిగిన పత్తులు నాటడం, పత్తిరైతు విత్తన సమస్యలు, నిర్వహణ పద్ధతులతో పాటు శనగలో కోతలు, దిగుబడులపై చర్చించారు. అనంతరం ఇటీవల కురిసిన వర్షాలతో మొక్కజొన్నతో పాటు ఇతర పంటలకు జరిగిన నష్టాలపై కర్నూలు, నంద్యాల జిల్లాల డీఏఓలు, ఏడీఏలు, శాస్త్రవేత్తలతో చర్చించారు. వచ్చే నెల 12, 13 తేదీల్లో అనంతపురంలో నిర్వహించి శనగ విత్తనోత్పత్తిపై జెడ్‌ఆర్ ఈఏసీ సమావేశం గురించి చర్చించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సతీష్‌కుమార్, డీఏఓలు వరలక్ష్మి, జయదేవ్, ఏడీఏలు తదితరులు పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాలను అరికట్టాలి



మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ

బొమ్మలసత్రం: ప్రసవ సమయంలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా వైద్యసిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ సూచించారు. శనివారం స్థానిక వైఎస్సార్ సెంటినరీ హాల్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. క్రమం తప్పకుండా వారిని సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చి పరీక్షలు చేయించాలన్నారు. కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ ప్రభావతి, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, తదితరులు పాల్గొన్నారు.

12 మంది ఇంటర్ విద్యార్థులు డిబార్

నంద్యాల(సిటీ): ఉమ్మడి కర్నూలు జిల్లాలో శనివారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలో 12 మంది విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడగా వారిని డిబార్ చేసినట్లు ఆర్‌ఐఓ గురువయ్య శెట్టి తెలిపారు. శిరివెళ్ల మండలం ఎర్రగుంట్ల గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఐదుగురు విద్యార్థులు, దేవనకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నలుగురు, ఆళ్లగడ్డ ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో ఒకరు, బేతంచెర్ల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇద్దరు విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడగా డిబార్ చేశారన్నారు. మొత్తం 124 పరీక్షా కేంద్రాల్లో జరిగిన ఫిజిక్స్ పేపర్-1, ఎకనామిక్స్ పేపర్-1 పరీక్షలకు 37,485 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 36,012 మంది పరీక్షలు రాశారు. 1,473 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు.

మహిళలు క్రీడల్లో రాణించడం శుభపరిణామం

- కర్నూలు ఫ్యామిలీ కోర్టు జడ్జి ప్రతిభాదేవి



మాట్లాడుతున్న ఫ్యామిలీ కోర్టు జడ్జి ప్రతిభాదేవి

కర్నూలు (టౌన్): మహిళలు క్రీడల్లో రాణించడం శుభపరిణామమని ఫ్యామిలీ కోర్టు జడ్జి ప్రతిభాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో ఈనెల 9 నుంచి 24 వరకు వివిధ క్రీడాంశాల్లో మహిళలకు పోటీలు నిర్వహించారు.విజేతలైన వారికి శనివారం సాయంత్రం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్జి ప్రతిభాదేవి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు ధైర్యంగా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ సీఈఓ రమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది మహిళలకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించామని, మంచి స్పందన వచ్చిందన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు, పోటీల విజేతలకు సన్మానం చేశారు. సన్మానం అందుకున్న వారిలో షేక్ జాఫ్రీన్ (లాన్ టెన్నిస్), కె. వెంకటలక్ష్మి (పవర్ లిఫ్టింగ్), వెల్లూరు తేజస్విని (ఆర్చరీ), బి. మధుమతి (స్విమ్మింగ్), షేక్ సామియా తజీన్ (స్విమ్మింగ్), డాక్టర్ ఎస్. ముంతాజ్ బేగమ్, పి. లాలన ప్రియ (యోగా) ఉన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, వైఎస్సార్‌సీపీ జోనల్ మహిళా అధ్యక్షురాలు గాజుల శ్వేతారెడ్డి, సెట్కూర్ మేనేజర్ సత్యనారాయణ, దిశ స్టేషన్ సీఐ సుగుణ, ఎక్సైజ్ సీఐ ఆదిలక్ష్మి, వైద్యులు విదూషరెడ్డి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- డీఈఓ రంగారెడ్డి



మోడల్ స్కూల్ విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ రంగారెడ్డి

సి.బెళగల్: పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యమని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రంగారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మండలంలోని మోడల్, కంబదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. స్థానిక మోడల్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్ష కేంద్రానికి ముందుగానే చేరుకుని ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలన్నారు. ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణంగా చదివి సమాధానాలను రాయాలన్నారు. అర్థమయ్యేలా స్పష్టంగా సమాధానాలు రాస్తే అధిక మార్కులు వస్తాయన్నారు. గడువు వారం రోజులు మాత్రమే ఉందని సమయాన్ని వృథా చేయకుండా రివిజన్ చేసుకోవాలని సూచించారు. కంబదహాల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతీ పూజలో పాల్గొని విద్యార్థులను దీవించారు. ఆయా కార్యక్రమాల్లో ఉర్దూ డీఐఈ ఆదామ్‌బాషా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వంశీమోహన్, కంబదహాల్ జెడ్పీ హెచ్‌ఎం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌ల్లో నగదు రహిత లావాదేవీలు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సహకార కేంద్రబ్యాంకు చైర్ పర్సన్ మహాలక్ష్మి

నంద్యాలలో డీసీసీబీ రీజినల్ కార్యాలయం నిర్మాణం
- డిపాజిట్లపై వడ్డీరేట్ల పెంపు
- పెంచిన వడ్డీ రేట్లు ఏప్రిల్ 1 నుంచి అమలు
- కేడీసీసీ బ్యాంక్ బోర్డు సమావేశంలో నిర్ణయాలు
- చైర్‌పర్సన్ మహాలక్ష్మి వెల్లడి

కర్నూలు(అగ్రికల్చర్): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్ పర్సన్ మహాలక్ష్మి తెలిపారు. శనివారం జిల్లా సహకార కేంద్రబ్యాంకు బోర్డు సమావేశం చైర్‌పర్సన్ మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారదర్శకత కోసం క్యూఆర్ కోడ్ ద్వారా నగదు రహిత లావాదేవీలు నిర్వహిస్తామన్నారు. జిల్లా కేంద్రమైన నంద్యాలలో డీసీసీబీ రీజినల్ కార్యాలయ నిర్మాణం చేపట్టేందుకు బోర్డు అనుమతించిందన్నారు. ఖాతాదారులకు మొబైల్ బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కేడీసీసీ బ్యాంకులో ఏడాదికి పైబడి చేసిన డిపాజిట్లకు ఇచ్చే వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు డిపాజిట్లపై వడ్డీ రేటు 6.75 శాతం ఉందని, దీనిని 7 శాతం చేశామన్నారు. సీనియర్ సిటిజన్‌లకు 0.60 నుంచి 0.75 శాతం అదనంగా వడ్డీరేటు ఇస్తామన్నారు. పెంచిన వడ్డీరేట్లు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తాయన్నారు. సమావేశంలో ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.రామాంజనేయులు, పాలకవర్గం సభ్యులు గుండం సూర్యప్రకాశ్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, నాసారి వెంకటేశ్వర్లు, సీమ సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరమ్మ, రాఘవేంద్ర, ప్రొఫెషనల్ డైరెక్టర్ వివిఎస్ శేషగిరిరావు, డీసీవో ఎస్. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల దరఖాస్తుకు 31 వరకు గడువు

కర్నూలు(అర్బన్): ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల/ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం(ఇంగ్లిష్ మీడియం) ప్రవేశాల దరఖాస్తుకు ఈ నెల 31వ తేది వరకు గడువును పొడిగించినట్లు ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐ సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఐ.శ్రీదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే నంద్యాల జిల్లా డోన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడితే apgpcetknl@gmail.comకు తెలియజేయాలన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

Degree: B.Com - CA, BBA, BA, BCA, B.Sc, B.Com BLISc, PG, MBA, MCA, M.Com MSW, MLISc. Sri Vijayadurga Degree College, Kurnool : 90306 28410, 93937 28410 [L-795011]

COACHING

APRJC, Polytechnic, Shreshta (8&10 Classes) Yashasvi (8&10 Classes) మొదలైన ప్రవేశ పరీక్షల కొరకు ప్రత్యేక కోచింగ్ ఇవ్వబడును. హాస్టల్ వసతి కలదు. సంప్ర : Right Academy - KNL Cell : 94939 02958 [L-795017]

REAL ESTATE

Require 2500 Sqft Building for Rent - Ground Floor Preferable to Run Pre Primary School at VR Colony / NR Peta/ Srinivasa Nagar/ C.Camp. Cont : 80192 12212 [L-157]

రెడ్డి రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ: కర్నూలు నగరంలో ప్లాట్లు, ఇండ్లు, భూములు అమ్ముటకు, కొనుటకు సంప్రదించండి. M.R. చంద్రారెడ్డి - 77991 19955, 94942 22275. [L-795070]

FLAT FOR SALE

స్కందశ్రీ గోకులం అపార్ట్‌మెంట్‌లో 3BHK సైజ్ : 1548 Sft. Flat No.405 అమ్మకంనకు కలదు. సంప్ర : గాంధీ టవర్స్ దగ్గర, సుంకేసుల రోడ్, కర్నూలు. సెల్ : 90366 35192 [L-286]

LAND FOR SALE

కర్నూలు - బళ్ళారి మెయిన్ రోడ్‌కు (250 మీటర్ల రోడ్డు పొడవున కమర్షియల్) కోడుమూరుకు 8కి.మీ దూరంలో 5.70 ఎకరాల పొలం అమ్మకానికి కలదు. సంప్ర : 94414 79836 [L-794262]

లక్ష్మీపురం, సర్వే నెం : 729/1 నందు 1.5 ఎకరా పొలం, కామధేను వెంచర్‌కు ఉత్తరం వైపు అమ్మకానికి కలదు. 99495 57775, 79016 98097 [L-794296]

For Sale 163 Acres Single-Bit prime Land, Clear Title, Road-facing. Close to Vijayawada - Nagpur Expressway, Excellent Environment for Living, Business and agriculture, High iron soil. Nawabpet(V), Chityala(M), Bhupalpally(D). Contact : 7675868777, 9390085828. info@amodagroup.com [HA-26365]

HOUSE FOR SALE

కర్నూలు to నందికొట్కూరు నేషనల్ హైవేకి పుల్లయ్య ఇంజినీరింగ్ కాలేజి చేరువలో ప్రముఖ బిల్డర్స్‌చే కుడా అప్రువల్‌తో, గేటెడ్ కమ్యూనిటితో కూడిన ప్రీమియం విల్లాస్ బుకింగ్స్ & ఫ్రీ సైట్ విజిట్ కొరకు. సంప్ర : 94404 77738, 70132 31451 [L-794289]

కర్నూలు, HYD హైవేలో గల కొత్త ఈద్గా వెనుక ఆంధ్రబ్యాంక్ కాలనీలో ఇ.నెం. 76/97-AB-832, వెస్ట్‌ఫేస్, జి+3 హౌస్ (65x40), 6 సెంట్లు, 5పోర్షన్స్, 2BHK-3, 3BHK-1 BHK-1 ధర: 2.70 కోట్లు. సెల్ : 94944 22356, 94940 78487 [L-795093]

కర్నూలు పాత నేతాజి టాకీస్ ప్రక్కన, అపోలో మెడికల్ షాపు సందులో 6 సెంట్లలో జి+1 ఫ్లోర్‌లో 3BHK, 1st ఫ్లోర్‌లో 2BHK-2 అమ్మకానికి కలవు. వివరాలకు సంప్ర : 63045 03233 [L-795090]

కర్నూలు, అమ్మహాస్పిటల్ లైన్, FCI కాలనీ ఫేజ్-1లో 15 సం. ఇల్లు తక్కువ ధరకు అమ్మబడును. 2.25 సెంట్లు, KMC అప్రూవుడ్, లోన్ రాగలదు. సెల్ : 94945 08116 [L-795062]

కుడా అప్రూవల్‌తో గణేష్ నగర్‌లో, పద్మ రెసిడెన్సి అపార్ట్‌మెంట్‌లో 1BHK, 2BHK, 3BHK & సూదిరెడ్డిపల్లె రోడ్‌కి లగ్జరీ విల్లాస్ అమ్మకమునకు కలవు. 90143 35513 [L-795006]

PLOT FOR SALE

నంద్యాల - కోవెలకుంట్ల రోడ్ పసురపాడులో మెయిన్ రోడ్ ప్రక్కన శ్రీలక్ష్మి శ్రీనివాస కాలనీ నందు అన్ని డెవలప్‌మెంట్స్‌తో రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మబడును. సెల్ : 94914 07341 [L-571]

కర్నూలు - నంద్యాల రోడ్డులో ఓర్వకలు అతి సమీపంలో ఇండస్ట్రీయల్ హబ్, స్టీల్ ప్లాంట్‌కు దగ్గరగా ఇండ్లకు, హౌసింగ్ నివాస యోగ్యమైన ఓపెన్ ప్లాట్లు కలవు. సెల్ : 93938 20555 [L-795091]

ఓర్వకల్లు దగ్గర జయరాజ్ స్టీల్ ఇండస్ట్రీ రోడ్‌కు తక్కువ ధరకు ఓపెన్ ప్లాట్లు కలవు. 2.75 సెంట్లు 5.5 లక్షలు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకొనే సౌకర్యం కలదు. క్రిష్ణమూర్తి - 95330 49765 [L-795094]

కర్నూలు - నన్నూరు టోల్‌ప్లాజా దగ్గర ఉన్న రాగమయూరి గ్రీన్‌హిల్స్‌లో ఉన్న 9 సెంట్ల ప్లాటు అమ్మబడును. ప్లాటు సైజు 50x80 Sft వెస్ట్‌ఫేస్. సంప్ర : 70323 62092 [L-795024]

నంద్యాలలోని క్రాంతినగర్ నందు SPY రెడ్డి మోడల్ కాలనీ దగ్గరలో గల 20x60 సైజు గల ఉత్తరం ఫేస్ ప్లాటు అమ్మబడును. సంప్ర : 79819 41520 [L-795021]

ఓర్వకల్లు-శకునాల సోలార్ పార్కు ప్రక్కన 30x40 (2.75 సెంట్లు) ఓపన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సెంటు 1.10 లక్షలు మాత్రమే. సంప్ర: నితిక డెవలపర్స్ 98884 24222 [L-795019]

నంద్యాల రోడ్డు, సఫా కాలేజ్ ఎదురుగా, శ్రీశ్రీనివాసం కుడా అప్రూవుడ్ లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు లభించును. సంప్ర : నగేష్ - 94411 09111 [L-795073]

నందికొట్కూరు రోడ్‌కి, గేటెడ్ కమ్యూనిటీలో 30x40 సైజు గల 2BHK కార్నర్ హౌస్ అమ్మకానికి కలదు. ధర. 55 లక్షలు Negotiable. 63023 08127 [L-795001]

ఉగాది శుభాకాంక్షలతో : ప్లాట్లు..ప్లాట్లు.. కర్నూలు - నంద్యాల రోడ్డు, ఇండస్ట్రీయల్ హబ్‌గా పేరుగాంచిన ఓర్వకల్లుకు అతి సమీపంలో 2.75 సెంట్ల ప్లాటు 3 లక్షలు మాత్రమే. మరియు నందికొట్కూరు రోడ్డు, వెంకాయపల్లె ఎల్లమ్మ గుడి దగ్గరలో నివాస యోగ్యమైన ప్లాట్లు కలవు. 1 సెంటు 6 లక్షలు మాత్రమే. గమనిక : ఈ నెల 31 వ తేది లోపు ప్లాటు బుక్ చేసుకొన్న కస్టమర్‌కు 1 గ్రా. గోల్డ్ కాయిన్ ఉచితంగా ఇవ్వబడును. సెల్ : 80746 66099, 99850 82198 [L-795087]

కర్నూలు నన్నూరు దగ్గర కుడా అప్రూవల్ లేఅవుట్ గల 8 సెంట్ల తూర్పు ఫేస్ ప్లాటు అమ్మకానికి కలదు. సంప్రదించండి : 82978 44172 [L-794295]

Digital Land Survey DGPS Layouts Approvals KUDA DTCP LRS 2020 PLANS Engineer Aziz. 9849786777 [H-796733]

భావ్యం న్యూ HMDA వెంచర్ హైదరాబాద్ @ కొత్తూరు బెంగుళూరు హైవే 1 KM అన్ని డె॥ క్లబ్‌హౌస్, స్విమింగ్ పూల్ 50% బ్యాంక్ లోన్‌తో ప్లాట్లు కలవు. Ph: 9951329192 [HA-853]

TO - LET

కర్నూలు సంతోష్ నగర్‌లో లోకాయుక్త ప్రక్కన సందులో 3ఫ్లోర్లు కల్గిన బిల్డింగ్ నందు 1000 Sft, ఈస్ట్ ఫేస్ కల్గిన 5 డబుల్ బెడ్ రూం ఫ్లాట్స్ అద్దెకు కలవు. సెల్ : 98855 54160 [L-566]

కర్నూలు సుంకేసులరోడ్‌లో సంజీవిని హాస్పిటల్ ఎదురుగా విశాలమైన సింగిల్ బెడ్‌రూం హౌస్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర : 98856 98822 [L-572]

SERVICES

FOR SALE

శంకర్ 16 పిండి మిషను, 5HP మోటరు & 9x10 రూమ్‌కు సరిపోవు లేడీస్ కార్నర్, సెల్ఫులు, కౌంటర్, టేబుల్, అద్దాలతో కలిపి అమ్మబడును. సెల్ : 99515 01294, 95158 93337 [L-795020]

డిస్ట్రిబ్యూటర్స్ కావలెను

ఎక్కువధర మెషినుతోవచ్చే TDS, అల్కలైన్, AO, - ORPలతో కూడిన మంచి నీటిని చాలా తక్కువధర ప్రొడక్టుతో ప్రతిఇంటికీ ఇచ్చేందుకు డీలర్స్ కావాలి. ✆ 77993 57879 [O-759018]

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్, బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు వున్నవి, మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ / షిప్పింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్ ట్రేడింగ్ కం. 73821 14647 [V-5663]

BUSINESS OFFER

BEST BUSINESS OFFER : We Need Franchise Holders For Poultry Feed Supplementary. Contact Only Interested People. Cell: 86867 58515, 90632 70291. [NA-5453]

స్త్రీ/పు తగిన పెట్టుబడితో మీ ఆఫీస్/ ఇంటి వద్దే కుటీర పరిశ్రమ/ ఈ కామర్స్ నిర్వహిస్తూ ప్రతినెల ఫిక్స్‌డ్/అన్‌లిమిటెడ్ సంపాదన పొందండి. Ph: 8125560879/ 7013544075 [H-793000]

HEALTH CARE

GYNECOLOGY

కార్తీక్ హాస్పిటల్, సుంకేసుల రోడ్, కర్నూలు. సంతాన సమస్యలు, అన్ని రకాల స్త్రీ వ్యాధులు, జనరల్, బి.పి. షుగర్ వ్యాధులకు ఉత్తమ చికిత్స. డా॥ యస్.చంద్రశేఖర్, M.D. ఫిజిషియన్, డా॥ పార్వతీ దేవి, M.D., DGO., స్త్రీ వ్యాధి, ల్యాపరోస్కోపి నిపుణులు. టైమింగ్స్: 10-8PM, 08518-226162 [L-795065]

డా॥ కె.అరవింద MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు. 2PM To 5PM & 5 PM-9PM. శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874 [L-795066]

PHYSICIAN

డా॥ కె.చంద్రమౌళీ రెడ్డి, Gen. MED, IDCCM, జనరల్ ఫిజిషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ యూనిట్, ప్రతి గురువారం ఫ్రీ షుగర్ చెకప్. శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874 [L-795067]

ORTHOPEDIC SURGEON

డా॥ యస్.రవితేజ రెడ్డి, M.S., (ORTHO) (KMC మణిపాల్) ఎముకలు, నరములు, వెన్నెముక & కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు. శిరీష పాలీ క్లినిక్, అపోలో హాస్పిటల్ ప్రక్కన, 3వ లైన్, N.R.పేట, కర్నూలు. 08518 - 228666, 83412 98666 [L-794967]

GENERAL & LAPROSCOPIC SURGEON

KGN మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, KVR గార్డెన్, వడ్డగేరి, కర్నూలు. ఆరోగ్య శ్రీ ద్వారా అపెండిక్స్, మొలలు, హెర్నియా, థైరాయిడ్, కాలికి క్లోమాలు, ఆర్థోపెడిక్, యూరాలజీ,ENT, సర్జికల్ గ్యాస్ట్రో, మొ॥ శస్త్ర చికిత్సలు చేయబడును. 93463 48853 [L-795069]

CHILDREN & SKIN SPECIALIST

డా॥ N. శ్రీనివాసులు రెడ్డి M.D, D.C.H., చిన్న పిల్లలు & చర్మ వ్యాధుల స్పెషలిస్ట్, చందమామ క్లినిక్, Opp బాలాజి నర్సింగ్ హోమ్, N.R. పేట, కర్నూలు. ఫోన్: 08518-225031, సెల్: 75692 21600. [L-795068]

WANTED

కర్నూలు పట్టణంలో వివిధ సంస్థల యందు సెక్యూరిటీ గార్డులుగా పనిచేయుటకు యువకులు కావలెను. జీతము రూ. పదివేలు ఆపైన. సంస్థల నందు పనిచేయుటకు యువతులు కావలయును. భారత్ రక్షక్ కార్మిక ఆఫీసు, లక్ష్మీనగర్, సెల్ : 94940 33994, 94402 44422 [L-795028]

ఎర్రచందనం వ్యవసాయ రంగంలో ప్రసిద్ధి గాంచిన NSP కంపెనీలో పనిచేయుటకు ప్రకాశం,చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల నుండి ఏరియామేనేజర్లు, సేల్స్ ఆఫీసర్లు కావలెను. కమీషన్ & పెన్షన్ ప్లాన్ సంప్ర : 86881 67228 [L-795025]

హరి హియరింగ్ సెంటర్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. అర్హత : డిగ్రీ & Computer Work. సంప్ర : 99859 99731 [L-795095]

కర్నూలు నందు గుత్తి హైవే రోడ్డుకు గాయత్రి గోశాలలో పనిచేయుటకు లేబర్ కావలెను. వసతి కలదు. సంప్ర : 98482 78859, 63038 01218 [L-795097]

రాగలోన్ కన్సల్టెన్సీ : ప్రముఖ బ్యాంక్ ద్వారా అన్ని రకాల లోన్స్ ఇప్పించుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత : ఇంటర్, వయసు: 21-45 సం.లు. సంప్ర : 98665 04962 [L-795092]

సెంట్రల్ గవర్నమెంట్‌కి సంబంధించి Fastagలో మీ మండలాలలో వర్క్ చేయుటకు మగ, ఆడవారు కావలెను. జీతం : 20,000 to 25,000. సెల్ : 76010 48883 [L-795023]

హోల్‌సేల్ బుక్ షాప్ నందు పనిచేయుటకు 30 సంవత్సరాల లోపు అబ్బాయిలు కావలెను. జీతం : 6,000/- 8గంటల డ్యూటీ, కర్నూలు నగర వాసులకు ప్రాధాన్యత. అడ్రస్ : షిరిడిసాయి బుక్ డిపో, అర్బన్ బ్యాంక్ లోపల, పాత బస్టాండ్, కర్నూలు. సెల్ : 98482 20610 [L-795096]

Wanted Immediately B.Tech/Degree E/M 2019-22 Pass / Fail Males to work in office. Only in Night Shifts in knl browsing work Sal : 12-18K. Cell : 99637 69766 [L-573]

Wanted Lady Telecaller for Steel/ Interior showroom. Salary : 9000/- per month. Note : only Kurnool City People Contact : 90638 32641 [L-795089]

పరమేశ్వరి రియల్ ఎస్టేట్ నందు ప్లాట్లు సేల్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. సెల్ : 99597 57035 [L-795013]

కర్నూలులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సైట్ ఇంజనీర్స్ & అకౌంటెంట్స్ కావలెను. సంప్ర : ఎం.లక్ష్మణ్ - 94915 91771 [L-795064]

విజయవాడలో ప్రముఖ హోంకేర్ ఆఫీస్‌కి వృద్ధులను, బెడ్‌పేషంట్ లను వారి ఇంటి వద్దే చూసుకొ నుటకు కేర్‌టేకర్స్ M/F కావలెను. జీతం 15-20K వసతి+భోజనం✆ 94942 25282, 72070 72559 [B-970]

URGENT REQUIREMENT AT GUDUR for Manufacturing Company. Drivers-05, Fitters-12, Welder-12 and Business Development Associate-10 (Any Graduate). Please Mail us at : job.gdrp@gmail.com [N-1226002]

MEGA GROUP MAN POWER & Security సంస్థ విస్తరణలో భాగంగా AP & TS లో జిల్లాల వారీగా ఈ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి ఫ్రాంచైజ్ ఇవ్వబడును. (పెట్టుబడి లేదు). సెల్ : 70326 10569, 70931 25169. [NA-5449]

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో వర్క్ చేయుటకు మార్కెటింగ్ లీడర్స్ M/Fలు, RMలు, SOలు, MMలు, AGM, GMలు కావలెను. నెలకి 1లక్షపైనే సంపాదించే అవకాశం. 9059393124 [G-795260]

ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795268]

VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ ,నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7993583999 [HA-1124]

హైదరాబాద్ వృద్ధాశ్రమంలో పని॥కు రెసి॥ లేడీకేర్ టేకర్స్, రెసి॥ వంటవారు (వ: 35సం॥ ఆపైన) & ఆయాలు కావలెను. మంచి జీతం ఫ్రీ వసతి, భోజన సదుపాయం. సంప్ర: Ph: 9700006699, 7981467036. [H-793538]

పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792834]

మా దగ్గర గల ఒక్కరు వడ్డీ అప్పు పథకములకు జీతం లేదా కమీషన్ పై చేయగోరు వారు పూర్తి వివరాలకు సంప్ర: 9502907465 [H-793738]

Wanted Staff OYSTER Int. School - All Jobs & Commission basis PRO's apply at jobsatoyster@gmail.com. Ct : 94941 98222 [V- 461]

మీ ఇంటిదగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15000 నుంచి 20,000 వరకు జీతం.మరిన్ని వివరాలకై 7815811791 [G-795277]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ వింగ్ 94909 94349 94412 10725
4 Lines Classified Rs. 300/- For Extra Line Rs. 75/- Classified Display Rs. 215/-